# అల్లరి

ALLARI



## చెప్పుకోండి

- కాళ్లు లేవు.. నడుస్తుంది. కళ్లు లేవు.. ఏడుస్తుంది. నోరు లేదు.. గర్జిస్తుంది?
  **- మేఘం**
- భూమాత తమ్ముడు. రాత్రివేళ రాజరికం.. పగలైతే పేదరికం?
  **- చందమామ**
- పొద్దుటూరి చెట్లలో పొదిలింది చెళ వాయి. చూసేవారే కాని పట్టేవారు లేరు?
  **- సూర్యుడు**

## మంచిమాట



అందరికీ సమాన సామర్థ్యం ఉండకపోవచ్చు. కానీ, సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునే అవకాశాలు అందరికీ సమానమే!

## తమాషా ప్రశ్నలు

- కార్డు కాని కార్డు?
  **- రికార్డు**
- మోదం కాని మోదం?
  **- ఆమోదం**

## రంగులేయండి



**చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.**

## హిందీ కథ

# కిచిడి

ఇది గూడ అకుబర్ – బీరుబల్ కథే నుల్ల. ఒక సలికాలం రాత్రిపూట.. అకుబర్, బీరుబల్ యమునా నది పొంట షికారు గొడ్తున్నరు. నడుసుకుంట వోవుకుంట ఆగి.. నీళ్లల్ల ఏలువెట్టి సూశిండు అకుబర్. గా నీళ్లు సల్లగ ఇగమోలె ఉన్నయి. ''అరె! ఇంత సల్లటి నీళ్లల్ల ఎవలన్న దిగుతె.. దెబ్బకు గూత్తరు. గంత ఇగమిగం ఉన్నయి'' అన్నడు అకుబర్. ''ఏ కాదు హుజూర్! ఇంతకంటె సల్లటి నీళ్లల్ల గూడ రాత్రంత జాగారం జేశెటోళ్లున్నరు!'' అంట జెప్పిండు బీరుబల్. ''అయితే! ఆనికి ఎయ్యి బంగారు నాణాలిత్త.. అట్ల జేత్తె!'' అంట అన్నడు అకుబర్. దాంతోని బీరుబల్ ఒకాయికెను దోల్కచ్చి.. ''ఇగో సర్కార్! ఈనెనే రాత్రంత యుమునల నిలుసుంటడు'' అంట సూపెట్టిండు. అన్నట్టే ఆ రాత్రంత ఆయినె సల్లటి గడ్డగట్టిన నీళ్లల్ల నిల్సోని, తెల్లారి దర్బారుకచ్చి.. ఇనాం అడిగిండు. ''సరే! ఇనాం ఇత్తగని.. నీకు సలివెట్టలేదా!?'' అంట అర్సుకున్నడు అకుబర్. దానికాడు ఇకమతుగ.. ''ఎందుకు వెట్టలేదు హుజూర్! పెట్టింది గాని.. ఆ దూరంగున్న గుట్టమీద గుడ్డి దీపముందిగద.. దాన్ని సూసుకుంట నిలుసున్న గదా! దాని గర్మి నాకచ్చింది!'' అంట జెప్పిండు. ''అట్లనా! అయితె దీపం యేడి గొట్టింది గదా! ఇనాం గినాం జాన్తానై!'' అంట అన్నడు అకుబర్.

ఒకపారి అకుబర్ ఒక్కడే నడుసుకుంట తోటలకెల్లి పోవట్టిండు. తొవ్వల ఒకదగ్గర మూడు రాళ్ల పొయ్యివెట్టి, ఆ పొయ్యి కింద మంట గింట ఏం లేకుండ వంట జేత్తండు బీరుబల్. ఆయినేం జేత్తుండో సమజ్‌గాక.. ''బీరుబల్! ఏం జేత్తున్నవు?'' అంట అడిగిండు అకుబర్. ''కిచిడి అండుతున్న!'' అంట జవాబిచ్చిండు బీరుబల్. ''అగో! గిన్నె కింద మంట లేకుండ అంట ఎట్ల జేత్తున్నవు?'' అని అకుబర్ అనంగనే.. ''హుజూర్! మీ ఎనుకున్న గుడిశెల ముసలమ్మ అంట జేత్తంది. ఆ పొయ్యిని జూసుకుంట అండుతున్న. అదే అయితది!'' అంట జవాబిచ్చిండు బీరుబల్. గా జవాబినంగనే.. సలినీళ్లల్ల నిలుసున్న మనిషి ముచ్చట, దీపం ముచ్చట యాదికచ్చినయి. ఎమ్మటె్నే ఆన్ని విలిశి, ఇనాం ఇచ్చిండు అకుబర్.







... ✍ పత్తిపాక మోహన్

## పద్యం - భావం



**ఎరుగ వాని దెలుప నెవ్వడైనను జాలు**
**నొరుల వశముగాదు ఓగుదెల్ప**
**యేటివంక దీర్ప నెవ్వరి తరమయా?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** తెలుసుకోవాలనే జిజ్ఞాసగల వారికి తెలియజెప్పడం అందరికీ సులభమే. తాను పట్టిన కుందేలుకి మూడే కాళ్లు అని వాదించడం మూర్ఖుని సహజ లక్షణం. అలాంటి వాడికి తెలియజెప్పడం ఎవరితరం కాదు. ఎలాగంటే.. ఏటికుండే ప్రకృతి సిద్ధమైన వంపును సరిచేయడం అసాధ్యం. అలాగే మూర్ఖుణ్ని కూడా సరిచేయలేం.

## అమర్చండి



N H C A D I S W

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

**బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.**

## మీకు తెలుసా



ప్రపంచంలోని ప్రతి దేశానికీ 'జాతీయ జెండా' ఉంటుంది. అలాగే, అమెరికాకు కూడా ఉంది! అయితే, ఇక్కడ ప్రతి రాష్ట్రానికీ, జిల్లా (కౌంటీ)కు, టౌన్‌కు, గ్రామానికీ ప్రత్యేక జెండాలు ఉంటాయి. వాటిలో మార్పులు–చేర్పులు కూడా జరుగుతుంటాయి. ఎంతలా అంటే.. అక్కడ జెండా డిజైన్ కోసం ప్రత్యేక శాస్త్రమే ఉన్నది. దానిపేరు.. వెక్సిలాలజీ.